700 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



నిజాంపట్నం: నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని పరిశావారిపాలెం, అదవల, యేమినేనివారిపాలెం గ్రామాలలో శనివారం చోటుచేసుకుంది. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నగరం సీఐ శ్రీరామ్ తెలిపిన వివరాలు... ఆయా గ్రామాలలో నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. దాడులలో భాగంగా ఆయా గ్రామాలలో 700 లీటర్ల బెల్లం ఊటతోపాటు 3 నాటు సారా బట్టీలను ధ్వంసం చేశారు. ఆయా ప్రాంతాలలో నాటుసారా తయారుచేసే వారిని గుర్తించి బైండోవర్ చేశారు. నాటుసారా తయారీకి అవసరమైన నల్ల బెల్లం, తదితర ముడి సరుకులు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ కార్యాలయ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా, ముడి పదార్థాలు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడులలో కానిస్టేబుల్ కె.శ్రీనివాసరెడ్డి, కె.మధుసూదనరావు, పి.శ్రీనివాస రెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

16 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



రేపల్లె రూరల్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను పట్టుకున్న సంఘటన రేపల్లె పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ వివరాల మేరకు రేపల్లె పట్టణం 6వ వార్డుకు చెందిన శ్రీకాకుళం రామకృష్ణకు చెందిన ఆంధ్రరత్న రైస్ అండ్ ఫ్లోర్ మిల్లుకు గుంటూరులోని పెదపలకలూరుకు చెందిన కస్తూరి సాయిదిలీప్, ప్రకాశం జిల్లా సింగరాయకొండకు చెందిన దాసరి బ్రహ్మయ్యలు రేషన్ బియ్యం విక్రయిస్తుండగా పట్టుబడ్డారన్నారు. వీరి వద్ద నుంచి 32 బస్తాలు (16 క్వింటాళ్ళు) రేషన్ బియ్యంతో పాటు ఏపీ21టీఎక్స్ 8669 నంబరుగల లారీని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరి ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



అభివృద్ధి.. ఆధ్యాత్మికం భావపురి సొంతం

- విశాలమైన రోడ్లు
- దేవాలయాలకు నిలయం
- ఆక్వాకు పెట్టింది పేరు



అందంగా తీర్చిదిద్దిన జీబీసీ రోడ్డు



గాయత్రి అపార్టుమెంట్స్

బాపట్ల: అభివృద్ధి.. విశాలమైన రోడ్లు బాపట్ల సొంతంగా మారింది. జిల్లా కేంద్రంగా బాపట్ల ఏర్పడిన దగ్గర నుంచి ఈ ప్రాంతం అభివృద్ధి విషయంలో పరుగులు తీస్తోంది. ఒక పక్కన పర్యాటక కేంద్రం, మరోవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. జిల్లా కేంద్రంగా మారేవరకు విద్యాకేంద్రంగా ఉన్న బాపట్ల ప్రస్తుతం వైద్య, ఆరోగ్యపరమైన సౌకర్యాలు కూడా మెరుగుపడి అభివృద్ధి వైపు దూసుకుపోతుంది.

ఆధ్యాత్మిక కేంద్రంగా..

ఆధ్యాత్మిక కేంద్రంగా బాపట్లను చెప్పవచ్చు. ఎంతో చరిత్ర కలిగిన శ్రీభావన్నారాయణస్వామి దేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, చందోలులోని బండ్లమ్మ దేవాలయం, అల్లూరు లక్ష్మీనరసింహాస్వామి దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రానికి నిలయంగా మారాయి. ఈప్రాంతంలో జరిగే ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు రావటం విశేషం.

పర్యాటక కేంద్రంగా అభివృద్ధి ..

బాపట్ల కేంద్రంగా తీరప్రాంతం బాగా అభివృద్ధి చెందింది. సూర్యలంక, ఓడరేవు ప్రాంతాల్లో రీసార్ట్స్ హబ్‌గా మారాయి. బాపట్ల ప్రాంతంలో మినీ గోవాను తలపించేవిధంగా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈప్రాంతాలోని రిసార్ట్స్ అతిథులకు మంచి ఆతిధ్యం ఇస్తోన్నాయి. ఈప్రాంతంలో పర్యాటక రంగంలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి.

రియల్ ఎస్టేట్ రంగంలో కూడా మంచి గుర్తింపు

జిల్లా కేంద్రమైన బాపట్లలో రియల్ ఎస్టేట్ రంగంలో కూడా ఊపందుకుంది.



శ్రీభావన్నారాయణస్వామి దేవాలయం

గాయత్రి, భ్రమరా, జీఎస్ఆర్, జిట్టా ఎన్‌క్లేవ్ వంటి రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలు కూడా ఈప్రాంతంలో వ్యాపారాలు ముమ్మరం చేశాయి.

విశాలమైన రోడ్లు...

బాపట్ల పట్టణం విశాలమైన రోడ్లకు కేరాఫ్‌గా ఉంది. ప్రధానమైన రహదారిగా జీబీసీ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు, కర్లపాలెం రోడ్డు, సూర్యలంక రోడ్డు విశాలమైన రోడ్లు కావటంతో వాణిజ్య సముదాయాలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. పట్టణానికి పక్కన జాతీయరహదారి ఉండటంతో ట్రాఫిక్ సమస్యకు కూడా బ్రేక్ పడింది.

వైద్యరంగంలో ముందంజ

బాపట్ల పట్టణం వైద్యరంగంలోనూ ముందంజలో ఉంది. గుండెకు సంబంధించిన యజ్ఞ వంటి హాస్పటల్స్ బాపట్లలో నెలకొన్నాయి. ప్రభుత్వ వైద్యశాలతో పాటు ఎం.ఆర్.ఐ స్కానింగ్ సెంటర్లు, కూడా బాపట్లలో నెలకొన్నాయి. ఒకప్పుడు వైద్యం అంటే చీరాల, గుంటూరు వెళ్ళేవారు కూడా ఇప్పుడు బాపట్లలోనే చికిత్సపొందుతున్నారు.

ఆక్వారంగానికి పెట్టింది పేరు..

బాపట్ల ప్రాంతం ఆక్వారంగానికి పెట్టింది పేరుగా ముందుకుపోతుంది. ఈప్రాంతంలో ఆక్వా సాగుతోపాటు రొయ్యపిల్లల తయారీ కేంద్రాలు, ఇతరదేశాలకు రొయ్యల ఎగ్గుమతులు కూడా ఈప్రాంతంలో ఉన్నాయి. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు ఈప్రాంతం నుంచి ఉండటం ఎంతో సంతోషకరంగా ఉంది.















సాక్షి సండే క్లాసిఫైడ్స్

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

వైభవంగా కుడారై వేడుకలు



రేపల్లె రూరల్: మండలంలోని పోటుమెరక గ్రామం జలార్తమ్మ ఎస్టీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కుడారై వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ గోదాదేవి తన భక్తితో విష్ణుమూర్తి మెప్పించి మోక్షం పొందిందని, సాక్షాత్తూ విష్ణుమూర్తిని భర్తగా పొందిందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొని స్వామివారికి పొంగళ్లు సమర్పించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నసంతర్పణ చేశారు. అర్చకులు కట్ట మహేష్, రేపల్లె చెంచయ్య, శ్రీకృష్ణయ్య, క్రోసూరి వీర రాఘవయ్య, పున్నమ్మ, ఉప్పాల నాగరాజు పాల్గొన్నారు.

చెన్నకేశవ ఆలయంలో ధనుర్మాస వ్రతం



చెరుకుపల్లి: గ్రామంలోని చెన్న కేశవ స్వామి ఆలయంలో ధనుర్మాస వ్రతం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పూజారి మల్లెల కృష్ణమూర్తి శాస్త్రి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాస వ్రతంలో భాగంగా శుక్రవారం కుడారై ఉత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి గోదా అమ్మవారికి విశేష అర్చన జరిపి తిరుప్పావై గోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయండి

పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్



డాక్టర్ గణేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు

రేపల్లె రూరల్, నగరం: గ్రామస్థాయి నుంచి వైఎస్సార్ సీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ కోరారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు నూతనంగా ఎంపికైన పార్టీ అధ్యక్షులు శనివారం చెరుకుపల్లి మండలం గుళ్లపల్లిలో డాక్టర్ గణేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ నాడు రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజాసంక్షేమం కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేశారన్నారు. నేటి కూటమి పాలకులను ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గాలికొదిలేశారన్నారు. ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరు బాటపట్టేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పనిచేయాలన్నారు. పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షుడు కరేటి శేషగిరిరావు, మండల అధ్యక్షుడు మేడికొండ అనిల్, నగరం మండల అధ్యక్షుడు ఇంకొల్లు రామకృష్ణ, నిజాంపట్నం మండల అధ్యక్షుడు యార్లగడ్డ వెంకట రాంబాబు, చెరుకుపల్లి మండల అధ్యక్షుడు దుండి వెంకట రామిరెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కేవీ కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చిమటా బాలాజీ, చిత్రాలు ఓబేదు, నీలా నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో బైక్ ర్యాలీ..

రేపల్లె రూరల్: రేపల్లె పట్టణంలో వైఎస్సార్ సీపీకి పూర్వవైభవం చేకూరేలా పనిచేస్తానని పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కరేటి శేషగిరిరావు అన్నారు. పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శనవారం ఇసుకపల్లి నుంచి ఓల్డ్‌టౌన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటరులోని వైఎస్సార్, తాలూకా సెంటరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిత్రాల ఓబేదు, కేవీ సూరి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధే లక్ష్యం కావాలి

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు



అశోక్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తున్న దాది సుబ్బారావు

వేమూరు: మండలంలో వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు సూచించారు. పార్టీ వేమూరు మండల అధ్యక్షుడిగా నియమితులైన దాది సుబ్బారావు శనివారం చెరుకుపల్లిలోని ఆయన స్వగృహంలో వరికూటి అశోక్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని అశోక్‌బాబు సూచించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోగంటి లవకుమార్, మాజీ ఎంపీపీ బొల్లిశెట్టి ప్రభాకరావు, గోపాలం రాము, దున్నా మేరీసు బాబు, పట్టెల రంగబాబు, మాజీ సర్పంచ్ దాసరి పోతురాజు, దాది కాకులేశ్వరరావు, వెల్లబాడు గ్రామ సర్పంచ్ వెల్లబాటి బుల్లియ్య, తోటకూర ధర్మారావు, విష్ణుమొలకల కోటేశ్వరరావు, గుమ్మడి శివ ప్రసాద్ పాల్గొన్నారు.

దాది సుబ్బారావుకు అభినందనలు...

వేమూరు: వైఎస్సార్ సీపీ వేమూరు మండల అధ్యక్షుడిగా దాది సుబ్బారావు నియామకంపై పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చందోలు డేవిడ్ విజకుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం పెరవలి గ్రామంలోని ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఆవిర్భావం నుంచి సుబ్బారావు పార్టీకి సేవ చేస్తున్నారన్నారు. బొల్లిముంత ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

డీఎస్పీ శ్రీనివాసరావు



రేపల్లె రూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా రేపల్లె సబ్ డివిజన్‌లో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డా చర్యలు తప్పవని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు హెచ్చరించారు. పట్టణంలోని స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సాంప్రదాయాల పేరుతో కోడిపందేలు, పేకాట, మట్కా, క్యాసినో వంటి జూద ఆటలు ఆడినా, నిర్వహించినా కఠిన చర్యలు తప్పవన్నారు. కోడిపందేల వంటి వాటికి అనుమతులు లేవన్నారు. పండుగ వరకు సబ్‌డివిజన్ పరిధిలో పోలీసు గస్తీలు పెంచటం జరుగుతుందన్నారు. ఎక్కడైనా జూద క్రీడలు ఆడినట్లు తెలిస్తే పోలీసు స్టేషన్‌లో సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచటం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే కోడికి కత్తులు కట్టే 51 మందిని గుర్తించి బైండోవర్ చేసినట్లు చెప్పారు. పండుగలకు సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ పరిధిలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని, వారి గృహాలపై పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

బాపట్ల: ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ముత్తాయిపాలెంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గవిని వెంకట సాయి(23) హైదరాబాద్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తూ సంక్రాంతికి ఇంటికి వచ్చాడు. బంధువులతో కలిసి మెలిసి ఉంటూ శనివారం ఉదయం గొడ్లచావిడిలో ఉరివేసుకుని మృతి చెందాడు. కేసును రూరల్ సీఐ శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం

పెరవలి(వేమూరు): అగ్ని ప్రమాద బాధితులకు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దాది సుబ్బారావు ఆర్థిక సహాయం అందజేశారు. పెరవలి గ్రామానికి చెందిన నల్లబ్రోలు వాసు పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల శుక్రవారం రాత్రి పూర్తిగా దగ్ధమైంది. శనివారం గ్రామ సర్పంచ్ దాది వెంకట లక్ష్మీరాజ్యం, ఎంపీటీసీ దాది రజినీలతో కలిసి సుబ్బారావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి పోతురాజు, డి.కాకులేశ్వరరావు, పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు ప్రారంభం



మాజీ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నివాసం వద్ద సంక్రాంతి సంబరాలు

బాపట్ల: వైఎస్సార్ సీపీ బాపట్ల ఇన్‌చార్జి, మాజీ డెప్యూటీ స్పీకర్ కోన రఘుపతి నివాసం వద్ద సంక్రాంతి సంబరాలను శనివారం ప్రారంభించారు. పార్టీ నాయకులు, ప్రజలు కోన నివాసం వద్ద సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. కోనకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ సంక్రాంతి పండుగా అందరికీ ఆనందాన్ని తేవాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు, మరుప్రోలు కొండలరెడ్డి, ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి, యల్లావుల ఏడుకొండలు, పార్టీ నాయకులు కోకి రాఘవరెడ్డి, గవిని కృష్ణమూర్తి, కొక్కిలిగడ్డ చెంచయ్య, కూనపురెడ్డి అవినాష్‌నాయుడు, దొంతిబోయిన సీతారామిరెడ్డి, మండే విజయ్‌కుమార్, చిన్నపోతుల హరిబాబు, వడ్డిముక్కల డేవిడ్, షేక్ సయ్యద్ పీర్, మోర్ల సముద్రాలగౌడ్, పీటా వేణుగోపాల్, బాబు, గొర్రుముచ్చు పుష్పరాజ్యం, వేల్పుల మీరాబి, లక్ష్మీరాఘవ, ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

నిజాంపట్నం: నిజాంపట్నం పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిజాంపట్నం బ్రాంచ్ శనివారం చేయూతనిచ్చింది. ఈ సందర్భంగా కార్మికులకు యూనిఫాం, రగ్గులను అందజేశారు. గ్రామ పారిశుధ్యాన్ని పరిరక్షించే కార్మికులకు ప్రభుత్వంతో పాటు దాతలు చేయూతనివ్వాలన్నారు. సర్పంచ్ కె.పోలేరమ్మ, వైస్ ప్రెసిడెంట్ ఎం.మార్కండేయులు, ఎంపీటీసీ నాజర్‌ఖాన్, నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, అక్కరాజు, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కె.గౌరీ శంకర్, జాయింట్ సెక్రటరీ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలకు అనుమతి లేదు

తెనాలిరూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఎక్కడా పందేలు జరుగకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, మహిళా పోలీసులతో పాటు తెనాలి పట్టణ, రూరల్ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.

కొల్లిపర: సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలల్లో కోడిపందెలకు, జూదం ఆటలకు ఎటువంటి అనుమతి లేదని ఎస్‌ఐ పి.కోటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాట్లాడారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బీటీఏ కృషి



బీటీఏ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర జనరల్ సెక్రటరీ చిట్టిలి రమేష్

బాపట్ల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బహుజన టీచర్ అసోసియేషన్ కృషి చేస్తుందని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చిట్టిలి రమేష్ పేర్కొన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయ సమస్యలపై సంఘం చేసిన పోరాటాలను వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు పర్రే వెకంట్రావు, బత్తుల నాగేంద్రవర్ధన్, బత్తుల వెంకటేశ్వర్లు, నన్నం సురేష్‌బాబు, చల్లా నరసింహం, గొట్టిపాటి విజయభాస్కర్, రవి పాల్గొన్నారు.

అభివృద్ధి తీరం రేపల్లె

- అభివృద్ధి పథంలో రేపల్లె పట్టణం
- వస్త్ర వ్యాపారానికి పెట్టింది పేరు
- పట్టణంలో ఊపందుకుంటున్న ఆటోమొబైల్ రంగం
- పట్టణంలో పేరెన్నికగన్న విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు



పట్టణంలోని శ్రీహర్ష ఆటో మోటివ్స్

రేపల్లెరూరల్: పవిత్ర కృష్ణానది జలాలు రేవుగా పెనుమూడి పంచన ప్రవహిస్తూ ఆ రేవు పేరుమీదగానే రేవుపల్లెగా పేర్గాంచి కాలక్రమంలో రేపల్లెగా రూపాంతరం చెందింది రేపల్లె పట్టణం. నిత్యం పచ్చని పంట పొలాలతో కళకళలాడే రేపల్లె పర్యాటక ప్రాంతానికి ఏమాత్రం తగ్గకుండా పురాతన దేవాలయాలతో అలరారుతోంది రేపల్లె. పట్టణం అభివృద్ధి దిశగా పయనిస్తూ ఆధునిక హంగులను సంతరించుకుంటోంది. పెద్ద పెద్ద హోటళ్లు, కార్పొరేట్‌కు దీటుగా ప్రైవేటు వైద్యశాలలు, పాఠశాలలు, వస్త్ర దుకాణాలు, అత్యాధునిక హంగులతో సినిమా హాళ్ళు, కుటీర పరిశ్రమలు అనేక ఉన్నాయి.



రేపల్లెలో అత్యాధునిక హంగులతో నెలకొల్పిన ఆకృతి - బృంద వస్త్ర దుకాణం

వస్త్ర వ్యాపారానికి కేరాఫ్..

కంచి, ధర్మవరం, బెనారస్, సూరత్, ప్రింట్ కాటన్ శారీస్, పట్టు చీరలు, హైఫ్యాన్సీ చీరలు, కుర్తీలు, చుడీదార్‌లు, వెస్ట్రన్‌వేర్, క్రాప్ టాప్స్, లెగ్గింగ్స్, లెహంగాస్ వంటి వస్త్రాల కోసం గుంటూరు, విజయవాడ తదితర పట్టణాలకు వెళ్ళాల్సి వచ్చేది. గత మూడు నెలల క్రితం రేపల్లె పట్టణంలో నెలకొల్పిన ఆకృతి - బృంద వస్త్ర దుకాణాలలో ఈ వస్త్రాలన్ని లభిస్తుండటంతో ఈ ప్రాంత వాసులు దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన శ్రమతప్పింది. అదేవిధంగా అత్యాధునిక హంగులతో అంబేడ్కర్ విగ్రహం సెంటరులో నెలకొల్పిన ది జఫ్రాన్స్ మల్టీ క్యూసిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ వినియోగదారులకు పలుసేవలు అందిస్తోంది. కేవలం ఆహార పదార్థాలను అందించటమే కాకుండా వినియోగదారులు కిట్టీపార్టీలు నిర్వహించుకునేందుకు, పార్టీలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. రెస్టారెంట్‌ను నెలకొల్పి ఇటువంటి సౌకర్యాలు అందిస్తున్న జఫ్రాన్ రెస్టారెంట్ ఎప్పుడు కళకళలాడుతోంది.



రేపల్లెలోని ది జాఫ్రాన్స్ రెస్టారెంట్

ఆధునిక వైద్య సేవలు...

చర్మసంబంధిత వ్యాధులకు సంబంధించి గతంలో గుంటూరు, తెనాలి, విజయవాడలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్న నేపథ్యంలో పట్టణంలో నెలకొల్పిన వాసవీ చర్మవ్యాధుల క్లినిక్ ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. అదేవిధంగా వాహనాల సర్వీసులు, మరమ్మతులకు సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా పెనుమూడి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష ఆటో మోటివ్స్ షోరూమ్ వాహన చోదకులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. షోరూమ్‌లో అన్ని ఫోర్‌వీలర్స్‌కు సర్వీసింగ్, మరమత్తులు, వీల్ అలైన్‌మెంట్, ఇంజన్ రిపేర్, పెయింటింగ్ తదితర సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు పట్టణంలో ప్రముఖ కోచింగ్ సెంటరులో అందుబాటులో ఉన్నాయి.